

ఈవిఎంల తనిఖీ పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ఈవిఎంల తనిఖీల ప్రక్రియను ఈనెల 10వ తేదీ నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్ లో గత 15 రోజులుగా ఈవీఎంల పర్యవేక్షణ అధికారి , బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియను బుధవారం కలెక్టర్ మరోసారి పరిశీలించారు. కలెక్టర్ వెంట ఈ వి ఎం ల పర్యవేక్షణ అధికారి, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి.చిన ఓబులేసు ఉన్నారు.

40 కేజీల గంజాయి స్వాధీనం

ఐదుగురు అరెస్టు -నగదు, ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగంగా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో పోలీసులు అక్రమంగా గంజాయి రవాణా చేసే ఐదుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ఎస్ఇబి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి వద్ద ఉన్న 40 కేజీల గంజాయి, రూ.95 వేలు నగదు, 5 మొబైల్ ఫోన్స్‌ను సీజ్ చేశారు. బుధవారం నగరంలో నీలగిరి సంఘం ప్రాంతంలోని స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్-1లో అడిషనల్ ఎస్‌పి డి.హిమవతి మీడియా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాళెం, కావలి, కలిగిరి పోలీసు స్టేషన్ అధికారులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు, ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి డి.హిమవతి పర్యవేక్షణలో ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఎస్ .కృష్ణకృషోర్‌ల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో భాగంగా అన్నమయ్య జిల్లా, పుల్లంపేట ప్రాంతానికి చెందిన కె.నాగేంద్ర (ప్రస్తుతం నెల్లూరు జిల్లా గుండవోలు గ్రామం నివాసి), అన్నమయ్య జిల్లా , పుల్లంపేట ప్రాంతానికి చెందిన కె.హరికృష్ణ, పల్లమనేరు, కాకుతోపు ప్రాంతానికి చెందిన షేక్ సలీంబాషా, పూతలపట్టు, బండాపల్లి ప్రాంతానికి చెందిన కె.భాస్కర్, తమిళనాడులోని నమ్మకల్లు జిల్లాకు చెందిన మురుగేషన్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి 40 కేజీల గంజాయి, రూ.95 వేలు నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

తనిఖీ చేసుత్ను విద్యుత్ అధికారి

విద్యుత్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ శాఖ నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ సోమశేఖర్ రెడ్డి టౌన్ లో సి.టి. మీటర్, నాన్ స్లాబ్ రీడింగ్స్ ను సిబ్బంది రీడింగ్స్ ఎలా తీస్తున్నరో పరిశీలనలో భాగంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం నగరంలో పలు ప్రాంతాల్లో ఆయన తనిఖీలు నిర్వహం చడంతోపాటు తనే స్వయంగా రీడింగ్ తీశారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన రీడింగ్ తీసి వినియోగదారునికి కరెక్ట్ టైం కు బిల్ ఇవ్వడము ప్రథమ కర్తవ్యంగా భావించాలన్నారు.

'అమరజీవి' త్యాగాలు మరువలేనివి..

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి కషిచేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరవలేనివని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కొనియాడారు. బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ ఎం హరి నారాయణన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగరం మేయర్ పోట్లూరి స్రవంతి, నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, ఆర్డిఒ మలోలతో తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జీవితానికి సంబంధించిన పలు విషయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, తెలుగు భాష కోసం తెలుగు ప్రజల కోసం ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన గౌరవ అమరజీవి పొట్టి శ్రీరాములు జిల్లా వాసులు కావడం మనకెంతో గర్వకారణమన్నారు. నగరం మేయర్ స్రవంతి, మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం మాట్లాడారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కె.వి. చలమయ్య ను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డిఆర్డిఎ, డ్వామా, ఐసిడిఎస్ పిడి లు సాంబశివారెడ్డి, వెంకట్రావు, హేన సుజన, డిఇఒ గంగా భవానీ, డిటిసి బి చందర్, ఐటిడిఏ పిఓ మందా రాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు ఉన్నారు.

శిశుమరణాల నివారణకు సమిష్టి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో శిశు మరణాల నివారణకు వైద్య ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇటీవల సంభవించిన శిశుమరణాలపై సబ్ కమిటీ సమీక్ష నిర్వహించారు. డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టరు ఎం.పెంచలయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆగస్టు మాసంలో 10, సెప్టెంబరు మాసంలో 8 శిశు మరణాలు సంభవించాయన్నారు. ప్రజలకు వైద్య ఆరోగ్యసేవలను అందు బాటులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని, ఈ పథకాలను వినియో గించు కోవడం ద్వారా ప్రజలకు కలిగే మంచిని వివరించాల న్నారు. కమిటీ సభ్యులు చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టరు చిరంజీవి, డాక్టరు శ్రావణ్‌కుమార్, డిఐఒ డాక్టరు శెలీనాకుమారి, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు బ్రిజిత,డిపిహెచ్‌ఎన్‌ఓ జి.మంజుల, డిమో బి.శ్రీనివాసులు, ఎస్ఓ కె.సహన ఉన్నారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-కందుకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం స్థానిక నల్లమల్లి వారి తోట సచివాలయం పరిధిలో ఉన్న వార్డ్ 4,5 బందావనం వద్ద బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెఎసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గడపకు ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా వైద్య సేవలు అందించే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద జనరల్ వైద్య పరీక్షలు, పిల్లల వైద్యనిపుణులు స్త్రీల వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు పాల్గొని సేవలందిస్తున్నారన్నారు. మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ డిఇ రమేష్, కష్ణ బలిజ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి ,జనార్ధన స్వామి టెంపుల్ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, సచివాలయం కన్వీనర్లు చనమాల కోటేశ్వరరావు, చీమకుర్తి కష్ణా రెడ్డి, నాగమణి ,కందుకూరి శ్రీనివాస దీక్షితులు, పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార స్టాల్‌ను ప్రదర్శించారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశకి-గుడ్లూరు : దాతల సహకారం ఎన్నటికీ మరువలేనిదని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో దాతల సహకారంతో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన మీటింగ్ హాలును ఎంఎల్ఎ బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు అధ్యక్షతన సభ జరిగింది. ఎంఎల్ఎ మాట్లాడారు. సమావేశం మందిరం నిర్మించడానికి సహ కరించిన దాతలు అందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఆశా వర్కర్ల కోసం మీటింగు హాలు నిర్మించాలని ఎంతో కషి చేసిన వైద్యాధికారి డాక్టర్ మారుతి రావుని ఎమ్మెల్యే అభినందించారు. ఆహారంలో వచ్చిన మార్పులు కారణంగా బీపీ, షుగర్ వ్యాధులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు తినే ఆహార పదార్థాలు ప్రస్తుత కాలంలో అందరికీ అవసరమైన రాగులు, జొన్నలు, సజ్జలు, గోధుమలతో తయారుచేసిన ఆహార పదార్థాల వినియోగించాలని సూచించారు. ఎంపిడిఒ తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్ డి ఎం ఎస్ సి ఓ డాక్టర్ ప్రియా గ్రామ సర్పంచి శంకర్ ఉన్నారు.

వంట పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-ఉలవపాడు : స్థానిక మండల విద్యా వనరుల శాఖ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వం అందజేస్తున్న వంట పాత్రలను పాఠశాలలకు అందజేశారు. వీటినిమండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కే ఖాదర్ బాషా పాల్గొని అందజేయడం జరిగింది. ఎంఈఓ ప్రసాద్ రావు మాట్లాడుతూ మండల పరిధిలో 63 పాఠశాలలు ఉన్నాయని వాటికి సంబంధించిన పాత్రలను అందరికి అందజేసినట్లు తెలిపారు. ఎంఇఒ రమణయ్య మాట్లాడారు. సి ఆర్ పి లు ప్రసాద్ ప్రసాద్ కష్ణ రవి ధనలక్ష్మి ఉపాధ్యాయులు సిఆర్పి సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ రమాదేవి ఉన్నారు.

'వేమిరెడ్డి' సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి -నెల్లూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాతమూర్తి స్వర్గీయ వేమిరెడ్డి శ్యామలమ్మ 10వ వర్ధంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నెల్లూరులోని చిల్డ్రన్స్ పార్క్, సాయిబాబా గుడి, గీతామయి వద్దుల ఆశ్రమం, ప్రగతి ఛారిటబుల్ ట్రస్ట్, జనహిత వాత్సల్య ఆశ్రమాల్లో వేమిరెడ్డి సిబ్బంది అన్నదానం చేశారు. తన సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు దుస్తులు పంపిణీ చేశారు.

జూనియర్ కళాశాలప్రిన్సిపాల్‌గా

లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా కె. లక్ష్మీ నారా యణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ప్రిన్సిపాల్‌ను అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలమాలలు వేసి అబి .నం దనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కళాశాల అభివద్ధికి, విద్యార్థుల ఉతీర్ణత పెంచడానికి తనవంతు కషి చేస్తానన్నారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రశాంతి నగర్ కాలనీలో ఎఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎఐటియూసి 104వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బి.సురేష్ బాబు మాట్లాడుతూ 1920లో ఎఐటియుసి ఆవిర్భావించిదని, నాటి నుంచి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి విజయవంతం చేసిన ఘనత ఎఐటియుసిదేనన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, భవన నిర్మాణ కార్మిక నాయకులు నత్తా రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణరెడ్డి ఆశయాలు కొనసాగించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు

పాలవల్లి లక్ష్మీనారాయణ రెడ్డి ఆశయాలు కొనసాగించాలని గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు సూచించారు. లక్ష్మీనారాయణ రెడ్డి సంస్కరణ దినోత్సవం సందర్భంగా గుడ్లూరు మండలం చిన్న లాటరీ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ సేవలు కొనియాడారు. సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య కోమరగిరి అంజయ్య డ్రామా కష్ణయ్య పూసల పాలయ్య ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కందుకూరులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

నెల్లూరులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుడ్లూరు

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు గుడ్లూరులో బుధవారం జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక టిడిపి నాయకులు పూలమాలవేసి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు. మండల పరిషత్ సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో చెన్నారెడ్డి మహేష్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు పాల్గొని మిఠాయిలు పంచారు.

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక మాగుంట లేఔట్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పలమాలలు వేసి నివాళు లర్పించారు. అమరజీవి సేవలను కొనియాడారు.

కందుకూరు : ప్రతి తెలుగు వారి గుండెల్లో అమరజీవికి సుస్థిరస్థానం ఉందని శాసనసభ్యులు మానుకుంట మహీధర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం వైఎస్ఆర్సిపి కార్యాలయము నందు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వైసిపి నాయకులు తోకల కొండయ్య, షేక్ రఫీ, గణేశం గంగిరెడ్డి, రావులకొల్లు బ్రహ్మానందం, ముప్పవరపు కిషోర్, పల్నాటి చెన్నయ్య, ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శివ, చక్కావెంకట కేశవరావు, కోట నరసింహం, మోదడుగు నరసింహం, మురారిశెట్టి స్వామి,చేగు శేషారావు, తుమ్మపూడి సుబ్బయ్య, గుర్రంఅల్లూరయ్య, కనుమర్లపూడి మురళి, కొత్త ప్రసాదు పాల్గొన్నారు.

గుడ్లూరులో...

మాజీ మంత్రి సోమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం : సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు : ఒక్క ఆధారం కూడా లేకుండా అక్రమ కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న చంద్రబాబు బెయిల్ పై జనంలోకి రావడంతో రాష్ట్రంలోనే కాదు దేశమంతా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముదిగేడు ఎస్సీ కాలనీ లో ఇంటింటికీ 'బాబు ష్యూరిటీ, - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు..ఇంటింటికీ వెళ్లి మహానాడులో ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను వివరించి హామీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గంలో బుధవారం నుంచి డిసెంబరు 15 వరకు 45 రోజుల పాటు ఇంటిం టికీ 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు వెరిఫి కేషన్ కార్యక్రమం కూడా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి పక్కాగా చేయాలన్నారు. రైతు సంఘం నాయకులు రావూరి. రాధాకష్ణమ నాయుడు, టి. మస్తాన్ బాబు, బి. మల్లికార్జున్ నాయుడు గ్రామ టీడీపీ నాయకులు అక్కం సుధాకర్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ,పెంచల్ రెడ్డి నారాయణరెడ్డి, మల్లికార్జున్ నాయుడు ,సుధాకర్ రెడ్డి సూరిపాక పెంచలయ్య, చిడతల రంగయ్య, రమణయ్య రామయ్య, శీను, పెంచలయ్య, పోలయ్య ఉన్నారు.

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని 18 వార్డు బంగారమ్మ గుడి ప్రాంతంలో బుధవారం ఇంటింటికి తిరిగి, ప్రజల సాధక బాధలు తెలుసుకుంటూ ప్రచారం చేశారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను స్థాని కులకు వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు ముట్టే రామారావు, రావి వెంకటేశ్వర్లు, అత్తంటి మాధవ, అత్తంటి మాల్యాద్రి, దివి వెంకటేశ్వర్లు, నల్లూరి సింగయ్య, అమర రామలింగయ్య, జంపాల శ్రీకాంత్, తొట్టెంపూడి సుబ్బారావు, తొట్టెంపూడి వెంకటేశ్వర్లు, మణిశంకర్, మలినేని శీను, రావి జాలయ్య, ఉన్నం కష్ణమోహన్, గంటా శ్రీకాంత్, చిడిపోతు కోటేశ్వరరావు ఉన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇంటూరి

ఉచిత కుట్టుశిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కందకూరు

పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని, కుటుంబాలకు ఆసరాగా నిలవాలన్న ఉద్దేశ్యంతో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని కందుకూరులోని టిడిపి కార్యాలయం ఆవరణలో ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొదటి బ్యాచ్‌లో 2 నెలల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఇంటూరి నాగేశ్వరరావు ఇటీవల ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. కుట్టు శిక్షణా కేంద్రం నిరంత రాయంగా కొనసాగు తుందని ఇంటూరి నాగేశ్వ రరావు గతంలో చెప్పిన విధంగా 2వ బ్యాచ్‌కు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. రెండో బ్యాచ్‌లో కూడా 60 మందికి శిక్షణ ఇస్తున్నామని, అనం తరం వారికిఉచితంగా మిషన్లు అందజేస్తామని నాగేశ్వరరావు తెలిపారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ట్రైనర్లు లలిత, యాస్మిన్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

సమస్యలుంటే సంప్రదించండి : కమిషనర్

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘ పరిధిలోని 2, 3, 4, 13, 20, 27, 29, 31, 33, 37వ వార్డులలో చెత్తపనుల సమస్యలుంటే సంబంధిత అధికారికి ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల డోర్ టు డోర్ కలెక్షన్ చేస్తున్న ఆటోల ద్వారా చెత్త సేకరణ ఆగిఉందన్నారు. కానీ పురపాలక శానిటైజేషన్ వర్కర్స్ ద్వారా పుష్ కార్టుల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని తెలిపారు. ఏదైనా కారణాల వల్ల చెత్త సేకరణలో సమస్య ఉంటే ఆయా సచివాలయ సంబంధిత శానిటైజేషన్ సెక్రటరీ 2వార్డు - 91 73375 34328, 3,4 వార్డు - 9494637561, 13 వార్డు -91105 40186, 20, 27వార్డు - 73372 68298, 29, 31 వార్డు-81423 67262, 33,37 వార్డు-99129 50303వారిని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టరు వారిని సంప్రదించాలన్నారు.

విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరు డైకాస్ రోడ్డు సెంటర్‌లో గురువారం ఆవిష్కరించనున్న విగ్రహ ఏర్పాట్లను ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిలతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు వచ్చే ప్రజలు, నాయకులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి ఆదేశాలిచ్చారు. మాజీమంత్రి గౌతమ్ రెడ్డి విగ్రహావిష్కరణకు రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, నియోజకవర్గాల ఎంఎల్ఎలు జిల్లా నలుమూలల నుండి ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరవుతున్న సందర్భంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.

రీ సర్వే పరిశీలన

ఆర్‌డిఒతో మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని దేపూరు గ్రామ రీ సర్వే ప్రక్రియను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో రీసర్వే జరుగుతున్న తీరును గురించి ఆర్‌డిఒ కురబ మధులత, తహశీల్దారు జగదీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియపై సిబ్బంది పలు సూచనలు అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రీసర్వే ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం సమీపంలోనే నిర్మాణం నిలిచిపోయిన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. ఆయనవెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆత్మకూరు మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, జమీర్ బాషా దంపతులు పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. స్థానిక 2వ వార్డు పరిధిలోని ఎస్‌టి కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులతో కలసి చీరలు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగుమాటి శివారెడ్డి, పుచ్చలపల్లి రాధిక, కొప్పోలు రమాదేవి, కామాక్షయ్యనాయుడు, నాయకులు ముజీబ్, చిన్నపరెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, రసూల్ బాషా, మహేష్, చిన్న కొండా వెంకటేశ్వర్లు, రసూల్, తదితరులున్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని సన్నువారిపల్లి లో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో గ్రామ దేవతలు అంకమ్మ, గంగమ్మ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మూడు రోజులు పూజలు హోమాలు నిర్వహించి అనంతరం వేద మంత్రోచ్ఛరణ నడుమ బుధవారం ఉదయం 11గంటలకు పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయాల వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మహా అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాతమ్మ ఆలయం నిర్మాణం

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని దక్షిణమిట్ట గ్రామంలో రూ.2లక్షలు సొంత నిధులతో వైసిపి సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాళ్లూరి రమణయ్య నాయుడు సతీమణి సుజాతమ్మ జ్ఞాపకార్థంగా మాతమ్మ ఆలయాన్ని నిర్మించినట్లు ఎంపిపి తాళ్లూరి వెంకటకృష్ణప్రసాద్ నాయుడు తెలియజేశారు. మంగళవారం దక్షిణ మిట్ట గ్రామంలో నిర్మించి ప్రతిష్ఠించిన మాతమ్మను ఆయన దర్శించుకున్నారు. తన తండ్రి రమణయ్య నాయుడు, సోదరుడు తాళ్లూరి రవి ప్రసాద్‌నాయుడు, తమ కుటుంబ సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉందని, అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవితం గడపాలని మనసారా మాతమ్మను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజల కాంక్షే.. మేకపాటి ఆకాంక్ష..

- నేడు మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి 53వ జయంతి - నెల్లూరు నగరంలోని డైకాస్‌రోడ్డులో గౌతమ్‌రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజినీరింగ్ కళాశాలలో భారీ ఉద్యోగ మేళా : ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆఖరి శ్వాస వరకూ..మెట్ట ప్రాంత ప్రజల కాంక్షే.. ఆకాంక్షగా స్వర్గీయ మేకపాటి గౌతమ్‌రెడ్డి బతికారని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వలసలను అరికట్టి రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలందించాలన్న ఆలోచనలను ఆచరణలో పెడుతూ ఉండగా అస్తమించారని ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి తెలిపారు. తన అన్న మరణానంతరం నవంబర్ 2న గురువారం దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలు, 'జాబ్‌మేళా'లో యువత భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం 10గంటలకు నెల్లూరులోని డైకాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఆత్మకూరులోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి వెల్లడించారు.

సైయంట్ సెంచరీ ప్లై బోర్డ్స్ (ఇండియా) లిమిటెడ్, బ్రిటానియా ఇండస్ట్రీస్, బ్రిగేడ్ ఎంటర్ ప్రైజెస్, హ్యూమనిఫై ఎఐ, ఇన్నోవసోర్స్ ప్రయివేట్ లిమిటెడ్, ప్రభాస్ వీ హెల్త్ క్లీనిగ్, వీల్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, వరుణ మోటార్స్, ఫాక్స్ కాన్, ఇసూజు మోటార్స్, నిట్టాన్ ఇండియా, హంట్రెట్ డౌగ్లస్, ఎన్.ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, అంబర్ ఇండస్ట్రీస్, ఆస్ట్రోటెక్ స్టీల్, ట్రెయాన్ టెక్నోఫాబ్, బ్లూ ఓషన్ పర్సనల్, ఫ్లిప్‌కార్ట్, సెర్చ్ వే గ్లోబల్ ప్రయివేట్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పెమెంట్స్ బ్యాంక్, రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, అమరరాజా బ్యాటరీస్, ఆటోసెన్స్ ఇండియా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, నవతా రోడ్ ట్రాన్స్‌పోర్ట్స్, పేటీయం లాంటి 29 కంపెనీలను ప్రత్యేకంగా యువతకోసం ఒప్పించి తీసుకొచ్చినట్లు ఎంఎల్ఎ తెలిపారు. వీటి ద్వారా మెట్ట ప్రాంతంలోని యువతీ యువకులకు 2వేలకుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి వివరించారు. ఎంతో శ్రమకోర్చి నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, ఐటీఐ, డిప్లమో, ఎంబిఎ ఫైనాన్స్, డిప్లొమో ఇన్ మెకానికల్, బిటెక్ మెకానికల్ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి కలలను నిజం చేయడం, ఆత్మకూరు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తన లక్ష్యమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ అన్నారు. అందులో భాగంగానే "ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం"ను స్థాపించామని ఆయన గుర్తు చేశారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆత్మకూరు ప్రజలకిచ్చిన హామీని రూ.4కోట్లతో బస్ స్టేషన్ ఏర్పాటు చేసి ఇప్పటికే నెరవేర్చామన్నారు. నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే ధ్యేయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఎడిఎఫ్ సదస్సులు నిర్వహిస్తూ మేధావులు, నిష్ణాతులతో అభిప్రాయాలు సేకరించి ప్రగతివైపు ప్రణాళికంగా ముందుకు సాగుతున్నామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలిచ్చే నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహక కార్యక్రమాలపై మేకపాటి కుటుంబం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల 58 దేవాలయాల అభివృద్ధి కోసం రూ.5.8 కోట్ల నిధులు సాధించినట్లు స్పష్టం చేశారు.

ఉదయగిరిలో గెలుపు తథ్యం

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

ముఖ్యమంత్రిపై చూపిస్తున్న ఆదరణతో ఉదయగిరిలో గెలుపు తథ్యమని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలో రెండవ రోజు బుధవారం మండల ఉపాధ్యక్షులు గుండుపల్లి మాలకొండయ్య చౌదరి ఏర్పాటు చేసిన గడపగడప పర్యటనలో వాడవాడలా మంగళ హారతులు, పూల స్వాగతాలు, బాణాసంచాలు తప్పెట్లతో గడపగడపలో అపూర్వ ఆదరణ లభించిందన్నారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. నూతన పెన్షన్ మంజూరైన వృద్ధుల వితంతువులు ఒంటరి మహిళకు నగదు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య గ్రామ సమస్యలపై తమ దృష్టికి తీసుకువచ్చారని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఏ సమయంలోనైనా మీ వెంటే ఉండి సమస్యలను పరిష్కరిస్తా న్నారు. గుండుపల్లి మాలకొండయ్య తెలుసుగాని ఇంత ప్రజా ఆదరణ ఉన్న వ్యక్తిగా ఇప్పుడే చూస్తున్నానన్నారు. గండిపాలెంలో ఆదరణ తనకు కూడా అందించాలని 2024లో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జగనన్న ఇళ్ల మంజూరుకు లేఅవుట్ కాంట్రాక్టు శుభ్రం చేసిన లేఅవుట్‌ను పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు ఆదేశించారు. అలాగే శిథిలావస్థలో చేరిన పాఠశాలను పరిశీలించి నూతన గదుల మంజూరుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే గండిపాలెం జలాశయాన్ని పరిశీలించి సమస్యలను డిఇ చంద్రమోహన్‌ని అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, డిఇఇ చంద్రమోహన్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ రెడ్డి, ఎంపిటిసి తిరుపతయ్య, సర్పంచులు గొల్లపల్లి కల్పన, కల్లూరి వెంకటేశ్వర్ల రెడ్డి కొల్లాయిరి కృష్ణ, ఎం.తిరుపతి సాహిత్య డైరెక్టర్ ఆళ్ళ భాస్కర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి, భాషా, రియాజ్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు భారీ నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కోవూరు : బాలాజీ వేర్‌హౌస్ దగ్గర హమాలీ కార్మికులు చేస్తున్న నిరసనకు మద్దతుగా గురువారం సిపిఎం, సిఐటియు, లారీ వర్కర్స్ ఆధ్వర్యంలో 10 గంటలకు కోవూరు బజార్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శేషయ్య ప్రకటనలో తెలిపారు. కావున ప్రజాశక్తురు నిరసన ర్యాలీకి హాజరై మద్దతుఇవ్వాలని పిలుపునిచ్చారు.

రేపు మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

మాజీ ఎంఎల్ఎ, సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య జయంతి, గోపసాని వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కా వెంకయ్య ఎంఎల్ఎగా ఉన్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన మహనీయులని తెలిపారు. మండలంలోని అనంతరం పంచాయతీకి చెందిన గోపసాని వెంకటేశ్వర్లు పార్టీ ఉద్యమాలు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కార్యకర్తల వెంట ఉండి ముందుకు నడిపించిన వ్యక్తి అని తెలిపారు. మండలంలోని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

అచీవ్‌మెంట్ సర్వే పరీక్షపై అవగాహన

మాట్లాడుతున్న ఎంఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షపై ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్, ఏపీఆర్ఎస్ గండిపాలెం, జిల్లా ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 3న జరగబోవు స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకై జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్‌లో 3,6,9 తరగతుల విద్యార్థులకు, ఏపీఆర్ఎస్ గండిపాలెంలో 6,9 తరగతుల విద్యార్థులకు, జిల్లా ఉన్నత పాఠశాల గండిపాలెంలో 9వ తరగతి విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంని పరిశీలించి రుచి చూస్తూ విద్యార్థులకు భోజనం ప్రతిరోజు రుచి కలిగించాలని మెనూ ప్రకారం నాణ్యతగా ఆహారం చేయాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. భోజనానికి ముందు ప్రతీవిద్యార్ధి చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కునే విధంగా ఉపాధ్యాయులు పరిశీలిస్తూ ఉండాలన్నారు.

చెస్ పోటీల్లో 'శ్రీచైతన్య' సత్తా

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థాయిలో ఆత్మకూర్ డాక్టర్ ఎస్.ఆర్.జె.డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన చెస్ పోటీలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి కృష్ణవంశీ విజయం సాధించాడు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్, పి.జానకిరామ్, ప్రిన్సిపల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ విద్యార్థులను ఉన్నత విలువలతో కూడిన విద్యతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తామని తెలిపి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎం.రవికాంత్, బోధన సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాల్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - కావలి రూరల్

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు పీజీ కాలేజ్ వద్ద వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె మస్తాన్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ కె మున్న, డివైఎఫ్ఐ కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల నరసింహం, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు దినేష్ మాట్లాడారు. అనేక మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం 8వ తేదీ నాటికి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఆదివారం 8న రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమర వీరుల త్యాగాలు అన్నిటిని మరచి విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తున్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నింటిపై నిర్లక్ష్యం చేస్తూన్నా రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారన్నారు. రాష్ట్ర విభజన హామీలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎవైఎస్, నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

టిడిపి 5వ క్లస్టర్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన కావలి పార్టీ కార్యాలయంలో 5వ క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు ప్రతి ఒక్కరితో మాట్లాడి, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి బూత్ కన్వీనర్ రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందన్నారు. పార్టీ గెలుపునకు తమవంతుగా అందించు సలహాలను వారి నుండి స్వీకరించారు.

"బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ"

ప్రజాశక్తి-కావలి

15వ వార్డు ముసునూరులో బుధవారం సాయంత్రం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అధిక సంఖ్యలో చేరుకున్న పార్టీ శ్రేణులతో కలిసి మహాలక్ష్మమ్మ దేవాలయంలో కరపత్రాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. జగన్‌కు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ బలహీన వర్గాల సంక్షేమంపై ఏదని ప్రశ్నించారు. ప్రతి నివాసానికి వెళ్ళి, ప్రజలతో మాట్లాడి చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో బాబును అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. అదేవిధంగా వారికి సంవత్సరానికి పార్టీ ఇచ్చే ఆదాయాన్ని తెలియజేస్తూ, బాండు రూపంలో వారికి అందించారు. అనంతరం అక్కడి ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి పట్టణ ప్రజల తాగునీటి సౌకర్యార్థం మంజూరు చేసిన అమృత పథకాన్ని ఎందుకు నిలిపివేశారని స్థానికంగా ఉన్న ట్యాంక్ వద్ద పత్రిక విలేకరుల సాక్షిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనంతా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాసంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే దాడులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని కావలిలో అమృత పథకాన్ని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచే సామర్థ్యం చంద్రబాబుకే ఉందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, బొట్లగుంట శ్రీహరి నాయుడు, జ్యోతి బాబురావు, చింతాబత్తిన మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ఆర్‌డిఒను కలిసిన సోమ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నూతనంగా ఆత్మకూరు ఆర్‌డిఒగా బాధ్యతలు చేపట్టిన మధులతను బుధవారం శ్రీ రామా నాట్యమండలి అధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్‌పి హైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ సోమ వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆమెకు బొకే అందజేసి ఆమెను అభినందించారు.

పలుచోట్ల అమరజీవికి ఘన నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లి, శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు పద్మలత, గ్రంథాలయ బాండగారి నారాయణ రావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం అవతరించడానికి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన కృషిని, పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు. ఆయన 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన త్యాగశీలి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం తపాలా బిళ్లను విడుదల చేయడమే కాకుండా తెలుగు విశ్వవిద్యాలయానికి, నెల్లూరు జిల్లాకు ఆయన పేరు నామకరణం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని వధా చేయకుండా తెలుగు భాష అభివృద్ధికి, సంస్కృతి సాంప్రదాయాలకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని బుధవారం జనసేన పార్టీ కావలి నియోజక వర్గం ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు, పవన్ కళ్యాణ్,ఫ్యాన్స్, కె.ఎస్.ఎస్. నాయకులు సంయుక్తంగా పాల్గొని అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవడానికి ముఖ్య కారణం, శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష, ప్రాణత్యాగ ఫలితమని తెలిపారు. రాబోయే ప్రభుత్వం జనసేన - టిడిపి ప్రభుత్వం అని, అప్పుడు ఇలాంటి రాష్ట్ర, దేశం కోసం త్యాగం చేసిన వారి పేర్లు పథకాలకు పెడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పోబ్బా సాయి, కె.ఎస్.ఎస్. అధ్యక్షుడు సాధు శ్రీధర్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, సుబ్బారావు తదితరులు ప్రసంగించి వారి త్యాగాన్ని కొనియాడి, ఆంధ్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రూరల్ ఇన్‌ఛార్జి వెంకయ్య, నాగార్జున, సుధీర్, మల్లి, శ్రీను, భ్రమయ్య, ఆది, ఆనంద్, గాదంసెట్టి రవి, జానీ, జిలానీ, రాజు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒలు ఎం.గోవిందయ్య, సిహెచ్. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజు భార్గవి, సిఆర్ ఎంటిఎస్ హేమమాలిని, రామారావు, జాన్, వెంకట్రావు, దేవసేన, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉన్న శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ నాగరాజు పాల్గొని శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గిరిబాబు, రాజా, మల్లికార్జున, అనీల్, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైసిపి నాయకులు స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగువారు అందరూ ఒకే రాష్ట్రంలో ఉండాలని 58రోజుల ఆమరణ దీక్ష చేసి ఆ దీక్షలో తన భార్యను, బిడ్డను పోగొట్టుకుని, లెక్క చేయకుండా రాష్ట్ర సాధన కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు అని అన్నారు. ప్రతి ఒక్కరూ అమరజీవి ఆశయాల కోసం పని చేయాలన్నారు. ఈరోజున ఆయన నడయాడిన జువ్వలదిన్నె ప్రాంతం కావలి నియోజకవర్గంలో ఉన్నందున ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా, ఫిషింగ్ హార్బర్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తిరువీధి ప్రసాద్, కనమర్లపూడి వెంకట నారాయణ, డాక్టర్ "శ్రీరామ్ మనోహర్ బాబు, ఛీదెళ్ల కిషోర్, నల్లూరి రమేష్, పాదర్తి నాగరాజు, నాగచరి, గొల్ల సుధాకర్, నాయబ్, ఓరుగంటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

I.A.No.674/2023
O.S.No.89/2018

I.A.No.246/2023
O.S.No.131/2017

CHANGE OF NAME & D.o.B
I, SHAIK ALTAF (Old Name) & D.O.B : 12/04/1971(Wrong) Resident of D.No. 26-3-582, 4th Street, Jyothi Nagar, Near Masjid, Nellore - 524002, SPSR Nellore dt, AP. Here by declare that I have Changed my name & D.O.B as SYED ROZDAR ALTAF (New Name) & D.O.B: 05/02/1975(Correct) S/o.SYED ROZDAR PEERAN SAHEB.

CHANGE OF NAME
I, SYED ROZDAR ALTAF S/o.SYED ROZDAR PEERAN SAHEB, Residing at D.No.26-3-582, 4th Street, Jyothi Nagar, Near Masjid, Nellore-524004, SPSR Nellore dt, AP. My wife Actual name is SYED ROZDAR SUNAYANA (Correct) as per Aadhar Card. But in my Passport(No.S2361137) my wife name Was mentioned as SHAIK ABEDA (Wrong) instead of SYED ROZDAR SUNAYANA. I further declare that both names mentioned are one and the same person.

తాగునీటి కష్టాలు తీర్చిన ఎంపిపి

ప్రజాశక్తి-దగదర్తి: మండలంలో చవటపుత్తేడు హరిజనవాడలో ఎన్నోయేళ్లుగా తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న ప్రజలకు ఎంపిపి తాళ్లూరు వెంకటకృష్ణ ప్రసాద్ నాయుడు ఎంపిపి నిధులతో బోరు వేసి తాగునీటి కష్టాలు తీర్చాడు. ఎన్నోయేళ్లుగా తాగునీటి కష్టాలు పడుతున్నామని పలుమార్లు అధికారులకు గత ప్రభుత్వంలో విన్నవించిన పట్టించు కోలేదని ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు దృష్టికి తీసుకెళ్లగానే ఎంఎల్ఎ ఆదేశాలతో తాగునీటికి సంబంధించిన వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో వెంటనే బోరు ఏర్పాటు చేసి తాగునీటి కష్టాలు తీరాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు.



మాట్లాడుతున్న సిఇఒ జిఎం సరిత

రేపు డిసిసిబి బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచ్‌ను 3వ తేదీ శుక్రవారం ఉదయం ప్రారంభించనున్నట్లు జిల్లా డిసిసిబి బ్యాంకు ఇన్‌ఛార్జి సిఇఒ జిఎం సరిత, జిఎం ఉషారాణి పేర్కొన్నారు. నూతన బ్యాంకు ఏర్పాటు చేయనున్న సందర్భంగా ఏర్పాట్ల విషయంపై బుధవారం ఎఎస్ పేటకు విచ్చే శారు. ఈ సందర్భంగా బ్యాంకులోని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం స్థానిక విలేక రులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిలో భాగంగా నూతన బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల అభివృద్ధి బ్యాంకు ముఖ్య ఉద్దేశమన్నారు. బ్యాంకు పరిధిలో వ్యవసాయ రుణాలు దీర్ఘకాలిక రుణాలు వ్యక్తిగత రుణాలు బంగారు ఆభరణాలపై రుణాలు గృహ నిర్మాణాలపై రుణాలు ఎడ్యుకేషన్ రుణాలు ఎస్‌హెచ్‌జి రుణాలు తదితర రుణాలను అందజేయనున్నట్లు తెలిపారు. ౧. కార్యక్రమంలో డిజిఎంలు వి మధు సూదనరావు, వై దయాకర్ రెడ్డి, మేనేజర్ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మున్నా ఎంపికపై పలువురు హర్షం

పజాశక్తి-సీతారామపురం: మండల వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షు డిగా షేక్ మున్నా (నాయబ్ రసూల్)ను మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి ఎంపిక చేయడంపై సీతారామపురం బిట్-2 సచివాలయ కన్వీనర్ పిడతల ఓబులేసు, వార్డు మెంబర్ దంతిక జయపాల్‌లు వర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మున్నాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాబోయే 2024 ఎన్నికలలో ఉదయగిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయానికి మరింత కృషి చేయాలని కోరారు.

రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నట్లు నాబార్డ్ ఏజీఎం రవి సింగ్ పేర్కొన్నారు. మండలంలోని కోడూరు కెనరా బ్యాంకులో బుధవారం బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం మాట్లాడుతూ రైతులు అవగాహన లోపంతో అధిక వడ్డీలతో నష్టపోతున్నారన్నారు. బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలు పంపిణీ చేస్తుండడమే కాకుండా, సబ్సిడీపై గోడౌన్లకు రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. లక్ష రూపాయల లోనుకు 33 శాతం సబ్సిడీతో గోడౌన్ నిర్మాణం కోసం నిధులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గోడౌన్ల లో ధాన్యాన్ని దాచుకొని అధిక రైతుకు

మాట్లాడుతున్న ఏజీఎం రవి సింగ్

అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. సాంకేతిక యుగంలో పథకాలపై అవగాహన ఉండాలన్నారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తే బ్యాంకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. బ్యాంకు మేనేజర్ రవితేజ మాట్లాడుతూ అర్హత కలిగిన వ్యక్తులకు వ్యాపార నిర్వహణకు లోన్లు ఇస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రవిశంకర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు సుకన్య సమద్ధి పథకం ఏడాది నుంచి 14 సంవత్సరం లోపల బాలికలకు వరం లాంటిదని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఈ కేవైసీ చేసుకొని వ్యవసాయ రుణాలు పొందడం ద్వారా ఆర్థిక నష్టాన్ని పూడ్చుకోవచ్చని ఫీల్డ్ ఆఫీసర్ శాంతి కుమారి తెలిపారు. రుణాలు సక్రమంగా చెల్లింపు చేసే వారికి వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తున్నామని అసిస్టెంట్ మేనేజర్ భరత్ చెప్పారు. కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ చిన్న, హుస్సేనయ్య, కెనరా బ్యాంక్ మేనేజర్ యు.రవితేజ, బ్యాంకు ఖాతాదారులు, రైతులు బ్యాంకు సిబ్బంది, గోల్డ్ అప్రైజర్ చంద్రశేఖర్, క్లర్క్ శిరీష, క్యాషియర్ నరేంద్ర, బ్యాంకు సహాయకులు మస్తానయ్య బ్యాంకు మిత్ర చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ హేమలతకు సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పనిచేస్తూ డిఎల్‌డిఒగా ఉద్యోగోన్నతి పై (నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి)గా వెళ్లిన కన్నం హేమలతకు బుధవారం ఘన సన్మానం జరిగింది. నూతన ఎంపీడీఓ ప్రత్యూష ఆధ్వర్యంలో హేమలతకు వీడ్కోలు, అభినందన సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్ర`మా నికి ఎంపీపీ ఉప్పల స్వర్ణలత అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల వైసిపి అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, మాజీ జెడ్‌పిటిసి మన్నెం చిరంజీవి గౌడ్, ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి, ఎంపీటీసీ

ఎంపిడిఒను సన్మానిస్తున్న దృశ్యం

కోణతం రఘుబాబులు సన్మాన గ్రహీత హేమలత మండలాభివద్ధికి చేసిన కషిని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఏడు సంవత్సరాలు సుదీర్ఘ కాలం మండలంలో పనిచేసిన అందరి మన్ననలను పొందిన ఘనత హేమలతకే దక్కుతుందన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు అందరూ తనకు సహకరిం చాలని ఎంపీడీఓ ప్రత్యూష కోరారు. దీనికి ముందు డిఎల్డిఓ హేమలతను శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. తనకు జరిగిన సన్మానం మరువలేనిదని అందరి సహకారంతో తన బాధ్యతను సక్రమంగా నిర్వహించినట్లు హేమలత తెలిపారు. తాను ఎక్కడ ఉన్న తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శేషమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నిడుముసలి గ్రామంలో ప్రతిఅడుగు ప్రజల కోసమే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం పూర్తి డెల్టా ప్రాంతమనీ, నీళ్ల లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వ స్పందించి తక్షణమే నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండో పంట అయిపోయిన తర్వాత ఆగస్టు మాసం నుంచి స్థానికంగా ఉన్న కనిగిరి రిజర్వాయర్ పూర్తిగా గేట్లు మూసి వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రైతులకు రిజర్వాయర్ నుండి నీళ్లిచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతులు మొదటి పంటకు సన్నద్ధమవుతుంటే వారికి నీరు అందిచకుండా గేట్లు మూసి

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

ఉన్నారన్నారు. కనిగిరి రిజర్వాయర్ గేట్లు పాడైన కారణంగా రోజుకి 150 నుంచి 200 వృథాగా పోయి ఈరోజు కేవలం 1.7టిఎంసిల నీరు మాత్రమే మిగిలిందన్నారు. అదేవిధంగా సోమశిల జలాశయంలో కేవలం 30 టిఎంసిలు నీళ్ల మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇకనైనా అధికారులు మేలుకొని ఐఎంపి మీటింగ్ పెట్టి రైతులకు నీళ్ల అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోవూరు ప్రాంతంలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని డెల్టా ప్రాంత రైతాంగానికి స్థానిక ఎంఎల్ఎ అన్యాయం చేస్తున్నారన్నారు. ఒక ఎంఎల్‌ఎగా ఉన్న ప్రసన్న నేరుగా ఇరిగేషన్ మినిస్టర్ అంబటి రాంబాబును అడగకుండా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. ఆరుసార్లు ఎంఎల్ఎ అయ్యామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఎంఎల్‌ఎగా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నారుమళ్ల వేసుకుంటున్న రైతులకు అధికారులు స్వయంగా నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొని రైతులకు త్వరితగతిన నీటిని అందించాల న్నారు. రైతులను మభ్య పెట్టేందుకు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారన్నారు. ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డికి ధనదాహం తప్ప రైతులపై చిత్తశుద్ధి లేదన్నారు. రైతుల సమస్యలను తీర్చని పక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెల వీరేంద్ర చౌదరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి, ఈదురు చెన్నయ్య, టిడిపి నేతలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జాతీయస్థాయి అండర్-17 సీనియర్ల విభాగ క్రికెట్ పోటీలకు మండలంలోని పాములవారి పాలెం గ్రామానికి చెందిన వాకాటి కమలేష్ 9వ తరగతి, వాకాటి కార్తికేయ 7వతరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. 3,4 తేదీలలో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

భవన నిర్మాణ స్థల పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని నీలగిరి సంఘం తెలుగుగంగ ప్రాజెక్టు అతిథి గృహం ప్రాంగణంలో బాల సదన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. బుధవారం తెలుగు గంగ ప్రాజెక్టు అతిథి గృహ ప్రాంగణంలో బాలసదన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రతాపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని విధాల అనుకూలమైన సుమారు 50 సెంట్లు స్థలాన్ని బాల సదన్ నిర్మాణానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సిఎస్ ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కార్యక్రమంలో రూరల్ తహశీల్దార్ సోమ్లా నాయక్, సర్వేయర్ ఏడుకొండలు ఉన్నారు.

సర్వే నమూనా పరిశీలన

ప్రజాశక్తి- కలువాయి

మండలంలోని బివిఎన్‌ఆర్ హైస్కూల్ ప్లస్‌లో 6, 9తరగతుల జరుగుతున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే నమూనా పరీక్షను పరిశీలనాధికారి సుధీర్ బాబు పరిశీలించారు. అనంతరం బివిఎన్‌ఆర్ హైస్కూల్ ప్లస్ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, విద్యా విషయాలలో బాలికలు ఎలా రాణించాలి, ముందడుగు వేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మరింత వసతులు అవసరమని జిల్లా అధికారి దష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 జి శేషగిరిరావు. హై స్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు ప్రసాద్ రావు, రాంబాబు, కష్ణయ్య, శ్రీనివాసులు, ఓబులేసు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తపాలా సేవలపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తపాలా శాఖ ద్వారా అందుతున్న సేవలపై మండలంలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఇస్కపాలెం సబ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తూర్పు సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ తపాలా శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. గ్రూప్ యాక్సిడెంట్, గాడ్ పాలసీ, తపాలా శాఖ ద్వారా అందుతున్న చిన్న మొత్తాల పొదుపు పథకాల పై బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన"జనంలోకి మనం"పథకం ప్రాధాన్యతను తెలియజేశారు. ఐపి పి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డోలేంద్ర ఇన్సూరెన్స్ పథకాలు, వాటి ప్రయోజనాలను వివరించి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. తపాలా ఉద్యోగుల ఆధ్వర్యంలో జనంలోకి మనం నిర్వహించిన ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మ , సబ్ పోస్టు మాస్టర్ ఎం.కష్ణారావు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అంకు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.